నేడు పలు గ్రామాల్లో సభలు

మాచారెడ్డి, జనవరి 1 : ఉమ్మడి మాచారెడ్డి మండలంలోని ఆరెపల్లి, అక్కాపూర్, కాకులగుట్టతండా, బండరామేశ్వర్‌పల్లి గ్రామాల్లో ప్రజాపాలనపై గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు ఉచితంగానే పంపిణీ చేస్తామని ఎవరూ బయట కొనవద్దని సూచించారు.

కాంగ్రెస్ నాయకుల అన్నదానం

కామారెడ్డిలో అన్నదానం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కామారెడ్డి, జనవరి 1 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా దవాఖాన ఆవరణలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోగులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సుమారు 600 మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోనె శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ భట్టు మోహన్, ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

స్లాబ్ నిర్మాణ పనులు ప్రారంభం



హన్మాజీపేట్ గ్రామంలో అంబేద్కర్ సంఘం భవన స్లాబ్ పనులను ప్రారంభిస్తున్న నాయకులు

బాన్సువాడ రూరల్, జనవరి 1 : మండలంలోని హన్మాజీపేట్ గ్రామంలో అంబేద్కర్ సంఘం భవన స్లాబ్ నిర్మాణ పనులను ఎంపీటీసీ సభ్యుడు సుధాకర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు. సంఘం నిర్మాణానికి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారు. భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అక్బర్, బాల్‌సింగ్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా న్యూఇయర్ వేడుకలు

నెమ్లిలోని సాయిబాబా ఆలయంలో దర్శనం చేసుకుంటున్న భక్తులు

ఎల్లారెడ్డి రూరల్/ గాంధారి/పిట్లం/రామారెడ్డి/బాన్సువాడ/నస్రుల్లాబాద్/నిజాంసాగర్/రాజంపేట్/దోమకొండ, బీబీపేట్, జనవరి 1: 2023 ఏడాదికి ముగింపు పలికి 2024 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ.. జిల్లాప్రజలు ఘనంగా సంబురాలు చేసుకొన్నారు. ఆదివారం రాత్రి 11 గంటలకు ప్రారంభమైన నూతన సంవత్సర స్వాగత సంబురాలు 12.30 గంటల వరకు వరకు కొనసాగాయి. గ్రామాలు, పట్టణాలు పటాకుల మోతతో మార్మోగాయి. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేకలను కట్ చేసి, ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కేరింతలు కొట్టారు. యువకులు ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మద్యం తాగి ప్రమాదాల బారిన పడకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. సోమవారం ఉదయం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాలకు సోమవారం భక్తులు పోటెత్తారు. రామారెడ్డి మండలం ఇసన్నపల్లి – రామారెడ్డి గ్రామాల్లో వెలసిన కాలభైరవస్వామిని ప్రముఖులు దర్శించుకొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. పిట్లం మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని అందంగా అలంకరించారు. దోమకొండ, బీబీపేట్, బాన్సువాడతోపాటు నస్రుల్లాబాద్ మండలం నెమ్లి సాయిబాబా, దుర్కి సోమలింగేశ్వర ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆయా గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు.

చర్చిలో నూతన సంవత్సర వేడుకలు

నిజాంసాగర్‌లోని చర్చిలో సోమవారం ఫాదర్ ఏలియా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కాలభైరవస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

నిజాంసాగర్‌లోని చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ఫాస్టర్ ఏలియా

బీఆర్ఎస్ ఫ్లెక్సీని ధ్వంసం చేసిన కాంగ్రెస్ నాయకులు

నస్రుల్లాబాద్ జనవరి 1 : బీర్కూర్ మండల కేంద్రంలో ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఫొటోలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీనీ బీర్కూర్ కాంగ్రెస్ నాయకులు సాహెబ్‌రావు, ప్రేమ్‌సాగర్ ధ్వంసం చేశారని బీఆర్ఎస్ బీర్కూర్ మండల నాయకులు తెలిపారు. ఫ్లెక్సీని ధ్వంసం చేసిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు నాయకులు తెలిపారు. ఎంపీటీసీ సందీప్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దుంపల రాజు, యూత్ విభాగం మండల అధ్యక్షుడు శశికాంత్, నాయకులు పోగు నారాయణ, శివాజీ, మన్నాన్, సాయికుమార్, శంకర్‌సింగ్ తదితరులు ఉన్నారు.



బీర్కూర్‌లో ధ్వంసం చేసిన ఫ్లెక్సీని చూపుతున్న బీఆర్ఎస్ నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

కామారెడ్డి, జనవరి 1 : జిల్లా కేంద్రంలోని బ్రహ్మకుమారీల 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పలువురు వ్యాపారులు, నాయకులు, కార్యకర్తలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారిలు జయదీదీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు

రాజంపేట్, జనవరి 1 : కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి పుట్టిన రోజు వేడుకలను జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట మండల బీజేపీ నాయకులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాజంపేట మండల జనరల్ సెక్రటరీ పిట్ల శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు గుర్రాల రాము, నాగరాజు, కిశోర్, కొప్పుల నర్సింహులు, ప్రవీణ్, నవీన్, నరేశ్, పిట్ల అవినాశ్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి, జనవరి 1 : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోడూరి ప్రభాకర్, ఉపాధ్యక్షుడిగా కోడూరి నర్సింహులు, సెక్రటరీగా నవీన్ కుమార్, కోశాధికారిగా శేఖర్, జాయింట్ సెక్రటరీగా భీమరి నాగరాజు, కార్యదర్శిగా శ్రీనివాస్, సలహాదారులుగా రమేశ్, ప్రభాకర్, సిద్ధిరాములు, కృష్ణ, రాములు, సభ్యులుగా పెద్ద నర్సింహులు, చంద్రం, చిన్నలక్ష్మి, గంగాధర్, కృష్ణమూర్తి, బాల్‌నర్సు, ప్రతాప్, పద్మ, నడిపి నర్సింహులు, సుదర్శన్ తదితరులను ఎన్నుకున్నారు.

నేడు దరఖాస్తుల స్వీకరణ

బీబీపేట్, జనవరి 1 : మండలంలోని యాడారం గ్రామంలో ఉన్న రైతు వేదికలో మంగళవారం ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఎంపీడీవో పూర్ణ చంద్రోదయకుమార్, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణాగౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులు ప్రజాపాలన దరఖాస్తులు చేసుకొని ప్రభుత్వ పథకాలు పొందాలన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న యువకులు

పిట్లం, జనవరి 1: మండలకేంద్రంలోని హరిజనవాడ కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన రామయ్య సోమవారం తెల్లవారుజామున మృతిచెందాడు. దీంతో పిట్లం గ్రామానికి చెందిన వ్యాపారవేత్త పత్తి సంతోష్ రూ.ఐదువేల ఆర్థిక సాయం ప్రకటించి, గ్రామ యువకుల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. యువకులు బొడ్ల రాజు, వెంకట్‌రెడ్డి, బాల్‌రాజ్, శ్రీరాములు, బాలు, గంగారాం, రాజు, అజీం, హన్మాండ్లు, అంజి పాల్గొన్నారు.

పేట్ సంగెంలో 'సంకల్ప యాత్ర'

గాంధారి జనవరి 1: మండలంలోని పేట్ సంగెంలో సోమవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2024 వార్షిక క్యాలెండర్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాణాల లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, GOPIDIWAD RAJA REDDY R/o. 4-3-216/8/7, NARASIMHA NAGAR, BHAINSA, NIRMAL, TS. Changed My Name As GOPIDI RAJA REDDY S/o. GOPIDI RAJA REDDY.
NT-319312

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గ్రామ గ్రామానికీ అయోధ్య రాముడి అక్షింతలు

ఎల్లారెడ్డి మండలం సోమార్‌పేట్‌లో అయోధ్య రాముడి పూజిత అక్షింతలతో భక్తులు

బిచ్కుంద/ నిజాంసాగర్/ ఎల్లారెడ్డి రూరల్/గాంధారి/ సదాశివనగర్/బాన్సువాడ/భిక్కనూరు, జనవరి 1: అయోధ్య నుంచి వచ్చిన రాముడి పూజిత అక్షింతలను సోమవారం జిల్లాలోని పలు మండల్లాలకు తీసుకువచ్చారు. బిచ్కుంద మండల కేంద్రంలో అయోధ్య రాముడి పూజిత అక్షింతల శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. అంతకుముందు స్థానిక గణేశ్ ఆలయం వద్ద అక్షింత కలశాలకు పురోహితుడు దత్తు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని రామాలయం వరకు శోభాయాత్ర నిర్వహించగా.. అయ్యప్ప మాలధారులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

నిజాంసాగర్ మండలం మహ్మద్‌నగర్‌లో అక్షింతల శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కాషాయ జెండాలను ఏర్పాటు చేసి శోభాయాత్రగా ప్రధాన వీధుల గుండా రామాలయానికి తీసుకువెళ్లి సమర్పించారు. ఎల్లారెడ్డి మండలంలోని సోమార్‌పేట్ గ్రామానికి చేరుకున్న అక్షింతల కలశంతో స్థానిక హనుమాన్ ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. అనంతరం ఆలయంలో కలశాన్ని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గాంధారి మండలంలోని మాధవపల్లి, నేరల్, బూర్గుల్ తదితర గ్రామాల్లో అయోధ్య రాముడి పూజిత అక్షింతలను ఇంటింటికీ అందజేశారు. గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల్లో పూజిత అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భజనలు చేశారు. మాధవపల్లి హనుమాన్ ఆలయంలో గ్రామస్తులు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.

సదాశివనగర్ మండలంలోని కాకతీయ నగర్ కాలనీలో రాముడి పూజిత అక్షింతలతో పాటు కర పత్రాలను పంపిణీ చేశారు.

బాన్సువాడ పట్టణంలోని చైతన్య కాలనీ, శాంతినగర్ కాలనీలో అయోధ్య రాముడి పూజిత అక్షింతలను సోమవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. శాంతి నగర్ కాలనీలోని విఠలేశ్వర ఆలయంలో 21 రోజులు హనుమాన్ చాలీసా పారాయణం చేపడుతున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు మోచి గణేశ్ తెలిపారు. భిక్కనూరు మండల కేంద్రంలో సిద్ధరామేశ్వర స్వామి ఆలయ కమాన్ నుంచి అయోధ్య రాముడి అక్షింతర శోభాయాత్ర నిర్వహించగా.. మహిళలు మంగళహారతులతో పాల్గొన్నారు.

బిచ్కుందలో అక్షింతల కలశాల శోభాయాత్ర

గాంధారి మండలం మాధవపల్లిలో ఇంటింటికీ రాముడి పూజిత అక్షింతలను అందజేస్తున్న భక్తులు

సదాశివనగర్ కాకతీయ నగర్ కాలనీలో ..

షిర్డీకి భక్తుల పాదయాత్ర

పాదయాత్రగా వెళ్తున్న భక్తులను సన్మానిస్తున్న గ్రామస్తులు

మద్నూర్, జనవరి 1:మండలకేంద్రానికి చెందిన సాయి భక్తులు షిర్డీకి పాదయాత్రగా సోమవారం బయల్దేరారు. స్థానిక సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్రగా తరలివెళ్లారు. సుమారు 500కిలోమీటర్ల పాదయాత్రతో సంక్రాంతి వరకు షిర్డీకి చేరుకుంటామని ఈ సందర్భంగా భక్తులు తెలిపారు. షిర్డీకి వెళ్లినవారిలో సురేశ్, ప్రకాశ్, సాయి తదితరులు ఉన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సొసైటీ చైర్మన్ పటేల్ సాయిలు

ఎల్లారెడ్డి, జనవరి 1 : మండలంలోని వెల్లుట్ల సొసైటీ చైర్మన్ పటేల్ సాయిలు సోమ వారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సొసైటీ కార్యాలయం వద్ద డైరెక్టర్లతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించామని తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్లను రైతులకు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.

పద్మశాలీ నూతన కార్యవర్గం ఎన్నిక

రామారెడ్డి, జనవరి 1: మండల కేంద్రంలోని పద్మశాలీ సంఘ భవనంలో నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా దుడుక నరేందర్, ఉపాధ్యక్షుడిగా మదాసు శ్రీనివాస్, కార్యదర్శిగా సుప్పని రవి, కోశాధికారిగా భూపతి శ్రీనివాస్, పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎన్నికల పర్యవేక్షకులుగా బత్తిని గంగరాజం, కుర్రి లక్ష్మీపతి, బిట్ల అవినాశ్ వ్యవహరించారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

సదాశివనగర్, జనవరి 1: సదాశివనగర్ మండల కేంద్రంలో అయ్యప్ప మాలధారులు సోమవారం అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు హోటల్ రాజు, చిట్టెపు వీరారెడ్డి ఆధ్వర్యంలో మాల ధారులు మహా పడి పూజ నిర్వహించగా.. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్ చారి, ఏనుగు రవీరెడ్డి స్వామి, సురేశ్ గుప్తా, చంద్రశేఖర్‌చారి, పెసరి సాయిలు, సాయి, బాపురెడ్డి, బంజే శివకుమార్, కొప్పుల నర్సారెడ్డి, నల్ల రాంరెడ్డి, హోటల్ మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో..

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 1: ఎల్లారెడ్డి అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం మాలధారులు పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి శ్రీనివాస్‌రావు, గురుస్వామి హనుమంతప్ప ఆధ్వర్యంలో మాలధారులు ధనావత్ మహేందర్, వంగపల్లి కాశీనాథ్ నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని పడిపూజ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి వచ్చిన మాలధారులు, భక్తులకు అల్పాహారం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో మాలధారులు ప్యాలాల రాములు, ఓర భీమయ్య, ఓర శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, అవుసుల సంతోష్‌కుమార్, గోవింద్, జక్కుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్‌లో నిర్వహించిన పడిపూజలో పాల్గొన్న భక్తులు